ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 13.03.2024 సమయం: 13-10 గంటలు

ముఖ్యాంశాలు

1. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని, అందులో భాగంగానే తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

2. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సెప్టెంబర్ 17ను ఇక నుంచి హైదరాబాద్ లిబరేషన్ డే గా నిర్వహించాలని కేంద్ర హోం శాఖ ఆదేశాలు జారీ చేసింది.

3. 317 జీవో తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగుల , ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు రేపు సాయంత్రం వారితో సమావేశం ఏర్పాటు చేయాలని వైద్య , ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.

4. దేశంలోనే అత్యుత్తమ పర్యాటక నగరాల్లో హైదరాబాద్ ఒకటని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.

KMM PONGULETI

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని , అందులో భాగంగానే తమ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈరోజు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... జిల్లాలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వనున్నట్లు చెప్పారు. గృహలక్ష్మి పథకం కింద అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.

PTC KMM

HYD LIBERATION DAY

నిజాం ప్రభుత్వంపై సైనిక చర్య చేపట్టి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన రోజైన సెప్టెంబర్ 17 ను ఇక నుంచి హైదరాబాద్ విమోచనదినంగా నిర్వహించాలని కేంద్ర హోం శాఖ ఆదేశారు జారీ చేసింది. హైదరాబాద్ లిబరేషన్ డేను పురస్కరించుకుని ఆరోజు అధికారిక కార్యక్రమాలు నిర్వహించాలని నిన్న విడుదల చేసిన గెజిట్‌లో తెలిపింది. హైదరాబాద్‌కు విముక్తి కల్పించిన అమరవీరులను స్మరించుకోవడానికి , యువతలో దేశభక్తి నింపడానికి సెప్టెంబర్ 17న హైదరాబాద్ లిబరేషన్ డే నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కేంద్ర హోం మంత్రిత్వశాఖ తన గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొంది.

DESK

ADD HYD LIBERATION DAY

17 సెప్టెంబర్ ను హైదరాబాదు విమోచన దినంగా నిర్వహించాలని కేంద్ర హోంశాఖా గెజిట్ నోటిఫికేషన్ ను విడుదల చేయడం హర్షనీయమని మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యా సాగర రావు అన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు అధికారికంగా 17 సెప్టెంబర్ నాడు విమోచన దినంగా ఉత్సవాలను నిర్వహించుకుంటున్నా ఇంత వరకు తెలంగాణాలో అధికారికంగా విమోచన ఉత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం నిర్వహించక పోవడం విచారకరమని ఆయన అన్నారు.

MSL

**ADD HYD LIBERATION DAY KISHAN REDDY**

సెప్టెంబర్ 17 ను హైదరాబాద్ విమోచన దినోత్సవం గా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించటం పట్ల కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయులందరికీ సరైన గౌరవం దక్కిందని ఆయన అభిప్రాయపడ్డారు. భావి తరాలకు సెప్టెంబర్ 17 ప్రాధాన్యత , హైదరాబాద్ సంస్థాన విమోచన పోరాటం గురించి తెలిసేందుకు ఇది బాటలు వేస్తుందని కిషన్ రెడ్డి అన్నారు. .

--MSL

TEACHERS GO DAMODAR RAJANARASIMHA

317 జీవో తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగుల , ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వైద్య , ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు స్పష్టం చేశారు. 317 జీవో తో సమస్యలు ఎదుర్కొంటున్న వారి అభిప్రాయాలను తెలుసుకోవడానికి రేపు సాయంత్రం ఉద్యోగ , ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించాలని రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. అందుకు ఆన్లైన్ ద్వారా కూడా అవకాశం కల్పించాలని మంత్రి అధికారులకు సూచించారు.

DESK

SDPT PONNAM

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో పర్యటించారు. హుస్నాబాద్ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం అనిపేటి మండపం శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం హుస్నాబాద్ పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద 18 కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించే సిసి రోడ్డు, మురుగు కాల్వల నిర్మాణంతో పాటు, హుస్నాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో 98 లక్షల రూపాయల నిధులతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకు స్థాపన చేశారు.

PTC SDPT

KALESWARAM PAI VICHARANA

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో జరిగిన అవినీతిపై విచారణ చేసేందుకు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ పీసీ చంద్రఘోష్ నేతృత్వంలో ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిన్న సమావేశమైన మంత్రి వర్గం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ కమిటీ 100 రోజుల్లో విచారణ పూర్తి చేయాలని ఆదేశించింది. దీనితో పాటు భద్రాద్రి , యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టులపై విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి నేతృత్వంలో విచారణ చేపట్టాలని కూడా మంత్రి వర్గం నిర్ణయించింది.

DESK

VEHICLES REGISTRATION

రాష్ట్రంలో ఇక కొత్త గా రిజిస్ట్రేషన్ చేయించుకునే వాహనాల మార్క్ ను TS నుంచి TG గా మార్చనున్నారు. ఈ మేరకు కేంద్ర రహదారి రవాణాశాఖ తాజాగా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. మోటారు వాహనాల చట్టం 1988లోని సెక్షన్ 41(6) నిబంధన కింద ఉన్న అధికారాలను ఉపయోగించి.. 1989 జూన్ 12న అప్పటి ఉపరితల రవాణా శాఖ జారీచేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో ఈ మార్పు చేసినట్లు తెలిపింది.
DESK

BJP LAKSHMAN HEALTHY BABY KITS
సికింద్రాబాద్ లోని ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన హెల్తీ బేబీ కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఈరోజు ప్రారంభించారు. చిన్న పిల్లలకు కావాల్సిన పోషకాలు అందించేందుకు ప్రధానమంత్రి నరేంద మోది ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని లక్ష్మణ్ అన్నారు. పోషకాహార లోపంతో ఎవరూ కూడా ఇబ్బంది పడొద్దని, ప్రతి బిడ్డకు హెల్తీ బేబి కిట్స్ అందేలా పంపిణీ చేపట్టామని ఆయన తెలిపారు.
MSL

KISHAN REDDY ON LAZER SHOW TOURISUM
దేశంలోనే అత్యు త్తమ పర్యాటక నగరాల్లో హైదరాబాద్ ఒకటని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నెక్లెస్‌రోడ్డులోని సంజీవయ్య పార్కులో కేంద్ర పర్యాటక శాఖ 50 కోట్ల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన లైట్ అండ్ సౌండ్ లేజర్‌షోను.... రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన నిన్న ప్రారంభించారు. ప్రస్తుతం లేజర్ షోలో చెప్పే కోహినూర్ వజ్రపు కథ స్థానంలో మరిన్ని కథలను తీసుకొస్తూ మార్పులు చేసేందుకు రాష్ట్ర పర్యాటక శాఖ చొరవ తీసుకోవాలని కిషన్ రెడ్డి కోరారు.
DESK

HARISH RAO ON DSC CANDIDATES
డీఎస్సీ-2024 నిర్వహించ డాని కంటే ముందుగా టీచర్ అర్హత పరీక్ష --టెట్-- నిర్వహించి , డీఈడీ, బీఈడీ నిరుద్యోగులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వాన్ని

కోరారు. ఈ మేరకు ఆయన నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక లేఖ రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు లక్షల మంది అభ్యర్థులు ఉపాధ్యాయ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నారని హరీష్ రావు లేఖలో పేర్కొన్నారు. టెట్ నిర్వహించకపోవడం వల్ల ప్రస్తుతం విడుదలైన డీఎస్సీ-2024 ద్వారా ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అర్హతను అనేకమంది కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

DESK

SRD SAFAI KARMIKULU

సంగారెడ్డి జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులందరికీ ఈఎస్ఐ , పీఎఫ్ సౌకర్యం కల్పించడం కోసం వెంటనే దరఖాస్తు లు తీసుకోవాలని జాతీయ సఫాయి ఖర్మచారి కమిషన్ డాక్టర్ పి పి వావాజీ అధికారులకు సూచించారు. సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో కార్మికుల సమస్యలు తెలుసుకోవడం కోసం జిల్లా స్థాయి అధికారులు , పారిశుద్ధ కార్మికులతో నిర్వహించిన జిల్లా సమావేశ ంలో ఆయన పాల్గొన్నారు. కోవిడ్ సమయంలో సేవలు అందించిన సఫాయి ఖర్మ చారులను ఆయన అభినందించారు.

PTC SRD

ACB TOLL FREE NUMBER

తెలంగాణ అవినీతి నిరోధక శాఖ హెల్ప్ లైన్ నంబర్ 1064 సేవలు ఇక నుంచి 24 గంటలూ అందుబాటులో ఉంటాయని ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ సామాజిక మాధ్యమం ఎక్స్ లో వెల్లడించారు. ఇందుకోసం కాల్ సెంటర్ , ఇతర సదుపాయాలు కల్పించడంతోపాటు ఇద్దరు అదనపు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.

DESK

NLG 10 TH EXAMS

ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పదో తరగతి పరీక్షలకు నల్గొండ జిల్లా అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 225 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా 40 వేల 375 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఉదయం

తొమ్మిదిన్నర నుంచి మధ్యాహ్నం పన్నెండుం పావు వరకు పరీక్షల పర్యవేక్షణకు సిట్టింగ్ , ఫ్లయింగ్ స్కాడ్స్ కస్టోడియన్స్ రూట్ ఆఫీసర్స్‌ను నియమించారు. విద్యార్థులకు హాల్ టికెట్స్ ఈ నెల 11 నుంచి పాఠశాలలతో పాటు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉంచామని నల్లగొండ జిల్లా విద్యాశాఖఆధికారి పి.బిక్షపతి తెలిపారు.

PTC NLG

**SSLM SIVARATRI HUNDI**

మహా శివ రాత్రి సందర్భంగా శ్రీశైలం బ్రహ్మోత్సవాలలో శ్రీ మల్లిఖార్జున స్వామి , అమ్మవారి ఆలయాల హుండీ ఆదాయం 5 కోట్ల 16 లక్షలు రూపాయిలు దాటింది. 13 రోజుల హుండీ లెక్కింపును ఆలయ అధికారులు వెల్లడించారు. నగదుతో పాటూ , 122 గ్రాముల బంగారం, 5 కేజీల 900 గ్రాముల వెండి , వివిధ దేశాల విదేశీ కరెన్సీ కూడా హుండీ లెక్కింపులో లభ్యం అయినట్లు అధికారులు వెల్లడించారు.

------MSL

YDD UTSAVALU

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజయిన ఈరోజు స్వామి వారు మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచారు. దశావతారాలలో మత్స్యావతారమే భగవానుడి ప్రధమ అవతారమని..... మత్స్యావతారం అవతా రము ప్రాముఖ్యతను ఆలయ అర్చకులు ఈ సందర్భంగా వివరించారు. ఈ సాయంత్రం స్వామి వారు శేషవాహన సేవలో భక్తులకు దర్శనమిస్తారు.

STRINGER YDD BNG

RJ SRCL DSP ARREST

ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలతో సస్పెండైన రాజన్న సిరిసిల్ల జిల్లా డీఎస్పీ ప్రణీత్ కుమార్ ఆలియాస్ ప్రణీత్ రావు ను నిన్న రాత్రి పంజాగుట్ట పోలీసులు సిరిసిల్లలో అరెస్టు చేశారు. సస్పెండైన తర్వాత సిరిసిల్లలోని శ్రీనగర్ కాలనీలో ఓ ఇంటిని ప్రణీత్ రావు ఇంటిని

అద్దెకు తీసుకుని  ఆయన  ఉంటున్నారు. ఆ ఇంటిని గుర్తించిన పోలీసులు రెండు రోజులుగా నిఘా తీవ్రతరం చేసి నిన్న రాత్రి అరెస్ట్ చేశారు.

PTC RJ SRCL